11న ఎన్జీవో సంఘం ఎన్నికలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 11వ తేదీన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ ఎన్నికల నిర్వాహకులుగా కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సహాయ ఎన్నికల అధికారిగా రవికుమార్, పరిశీలకులుగా ప్రసాద్ వ్యవహరించనున్నట్లు రాష్ట్ర ఎన్జీవో సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు 11వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు స్థానిక ఎన్జీవో భవనంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈఎన్నికల్లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు 15 పోస్టులకు గాను నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రభుత్వ ఉద్యోగులు సహకరించాలని కోరారు. చిత్తూరు జిల్లాలోని 14 తాలూకా కేంద్రాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం సంపూర్ణ మద్దతు తెలియజేసి జయప్రదం చేయాల్సిందిగా పేర్కొన్నారు.

ఉత్తుత్తి ఛైర్మన్లు..!

- **విధులు, నిధుల్లేవు**
- **అధికార కార్యక్రమాలకు మాత్రం హాజరు**

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు ప్రకటించిన ఛైర్మన్లు ఉత్తుత్తిగా మిగిలారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారు కేవలం ప్రభుత్వ అధికార కార్యక్రమాలకు హాజరు అవుతున్నారు గానీ ప్రత్యేకంగా అభివృద్ధి పథకాల్లో, కార్యక్రమాలు చేసేందుకు వీల్లేకుండా అలా ఊరికే ఉండిపోతున్నారు. దీనిపై సొంత పార్టీలోనే నాయకుల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఎందుకూ కొరగాని పదవులెందుకు అంటూ నీరసిస్తున్నారు.

ఒకప్పుడు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మెన్ పదవులు కేబినెట్ ర్యాంకుతో సమానంగా ఉండేవి. ఎపిఎస్ ఆర్‌టిసి, గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్, ఎపిఐఐసి, కాపు కార్పొరేషన్ వంటి పదవులు సీనియర్ నాయకులకు అప్పగించేవారు. ఆయా సంస్థలకు నిధులు, విధులు రెండూ ఉండేవి. కొన్ని సంక్షేమ కార్యక్రమాలు కూడా వాటి ఆధ్వర్యంలో జరిగేవి. గత ప్రభుత్వం కాపుకార్పొరేషన్‌కు రూ. వెయ్యికోట్లు బడ్జెట్ కేటాయించింది. దీని ఆధ్వర్యంలో జిల్లాలో కొన్నిపనులు కూడా ప్రారంభమయ్యాయి. ఎపిఐఐసి ద్వారా కొన్ని పారిశ్రామిక వాడలు ఏర్పాటయ్యి వాటి ద్వారా పనులు జరిగేవి. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. మన జిల్లాలోనూ పలువురికి పలు కార్పొరేషన్లకు ఛైర్మెన్ పదవులను కేటాయించారు. అలాగే డైరెక్టర్ పోస్టులను ఇచ్చారు. వీటికోసం వారు చాలా వ్యయప్రయాసలు ఓర్చి దక్కించుకున్నారు. ఎంపికయ్యాక ఇక తమకు తిరుగు ఉండదని భావించారు. భారీగా సంపాదించుకోవచ్చని అనుకున్నారు. అయితే ఇవన్నీ గాలిమేడలుగా మారిపోయాయి. రోజులు గడిచే కొద్దీ ఆయా ఛైర్మెన్లు, డైరెక్టర్లు ఎక్కడున్నారో కూడా తెలీని పరిస్థితులు నెలకున్నాయి. కేవలం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వివిధ పథకాల్లో బటన్ నొక్కే కార్యక్రమాలకు మాత్రం హాజరు అవుతున్నారు. నిధులు, విధులు లేకపోవడంతో వారు ఎక్కడా కానరావడం లేదు. వచ్చినా ఒకటి రెండు ఫోటోలకు ఫోజులిచ్చి వెళ్లిపోతున్నారు. ఇలాంటి వారిని పలకరిస్తే మొత్తం నిరూత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు. పదవులు చేపట్టి ఇంచుమించు రెండేళ్లు ముగిసిపోతున్నాయి. కొన్ని రోజుల్లో పదవీ కాలాలు కూడా అయిపోనుంది. వెనక్కు తిరిగి చూసుకుంటే తమ వల్ల అనుచరులకు, ప్రజలకు ఎలాంటి మేలు చేకూరలేదని బాధపడడం మినహా వారికి ఎలాంటిదీ దక్కలేదు.

మండూస్ అలెర్ట్..!

- **దూసుకొస్తున్న పెనుతుపాను**
- **నేటి నుంచి విస్తారంగా వర్షాలు**
- **జిల్లా అంతటా అప్రమత్తత**

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

జిల్లాలో మండూస్ పెనుతుపాను నేపథ్యంలో జిల్లా అంతటా అలెర్ట్ ప్రకటించారు. దీని ప్రభావం వల్ల నేటి నుంచి 11వ తేదీ వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మండలాల్లో అన్ని ప్రాంతాల్లో హైఅలెర్ట్‌గా ఉన్నారు. అగ్ని, పోలీసులు, వైద్య, రెవెన్యూ శాఖలన్నింటినీ సిద్ధంచేశారు. ఎలాంటి ప్రమాదాలు జరక్కుండా ఉండేలా చర్యలు చేపట్టారు.

మండూస్ ప్రభావం జిల్లాలో స్పష్టంగా కనిపించింది. గురువారం ఉదయం నుంచి వాతావరణం పూర్తిగా మారిపోయింది. జిల్లా వ్యాప్తంగా చలిగాలులు వీచాయి. ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురుస్తూ ఉన్నాయి. నేటి నుంచి మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో కలెక్టర్ హైఅలెర్ట్ ప్రకటించారు. 24అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమును సిద్ధం చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను అప్రమత్తం చేశారు. అత్యంత సహాయక చర్యల్లో భాగంగా పోలీసు, అగ్నిమాపక, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను రెండు ప్లటూన్‌లను సహాయక చర్యల కోసం సిద్ధం చేశారు.

తుపాను సమర్థవంతంగా ఎదుర్కోవాలి : కలెక్టర్

24-7 సహాయక చర్యల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

చిత్తూరుఅర్బన్: ఈనెల 8 నుండి 11వతేదీ వరకు మాండూస్ తుపాను జిల్లాపై తీవ్ర ప్రభావం చూపనున్న నేపథ్యంలో ఈ విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేలా జిల్లాస్థాయి నుంచి మండలస్థాయి వరకు గల అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. గురువారం కలెక్టర్ మాండూస్ తుపాను తీవ్రత దృష్ట్యా సహాయక చర్యలపై జెసి ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి జిల్లా, మండలస్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తగుసూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుపాను తీవ్రత ఈనెల 11వ తేదీ వరకు ఉందని, ఎటువంటి ప్రాణనష్టం సంభవించకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు మండలస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని సహాయకచర్యలను చేపట్టాలన్నారు. అలాగే సిబ్బంది అందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, విపత్తుల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సహాయక చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. తుపాను సమయంలో నిర్వహించవలసిన విధులకు సంబంధించి చెక్‌లిస్టును అధికారులకు సిబ్బందికి పంపడం జరిగిందని దీని ప్రకారం అన్ని ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన తాగునీరు, భోజన వసతులు వంటి కనీస వసతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గల నీటి ట్యాంక్‌లను శుభ్రపరచి క్లోరినేషన్‌చేసి తాగునీటి వసతులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భోజన ఏర్పాట్ల నిమిత్తం ఎఫ్‌పి షాపులు, ప్రభుత్వ గోడౌన్ల నుంచి అవసరమైన మేరకు నిత్యావసర వస్తువులను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసర వైద్యసేవల నిమిత్తం అవసరమైన మందుల దుకాణాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పబ్లిక్ హెల్త్‌వర్కర్స్‌తో సమన్వయం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్లు, డిపిఓ, డివిజినల్ పంచాయతీ అధికారులు ఆదేశించారు. తుపాను సహాయక చర్యల నిమిత్తం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములు నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. పశునష్టం జరగకుండా వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు.

నీవా నదిలో వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం

చురుగ్గా తుపాను సన్నద్ధత ఏర్పాట్లు

కాల్ సెంటర్ నంబర్ 08572-232745

మండూస్ తుపాన్ నేపథ్యంలో నష్టనియంత్రణ చర్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుగ్గా చేపట్టారు. నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆదేశాల మేరకు... నగరపాలక ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సన్నద్ధత పనులు కొనసాగుతున్నాయి. తుపాను నేపథ్యంలో మూడు రోజులపాటు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేయడం జరిగింది. చెట్లు కూలిన సందర్భాల్లో సత్వరం ఘటనాస్థలానికి చేరుకొని వాటిని తొలగించడానికి అవసరమైన ట్రీ కట్టర్లు, తాడులు, ఇతర సామాగ్రిని సమకూర్చుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో పనిచేయడానికి అవసరమైన రైన్‌కోట్లు, తాడులు సిద్ధంగా ఉంచుకున్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య పనుల కోసం సిబ్బందిని కేటాయించారు. బ్లీచింగ్ పౌడర్‌ను ముందస్తుగా సిద్ధంగా ఉంచారు. ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నీటిని తొలగించడానికి వీలుగా ఆయిల్ ఇంజన్ మోటార్లను, జేసీబీలను, లేడర్, జనరేటర్, ట్రీ కట్టర్, వైర్‌రోప్స్ సామగ్రిని సిద్ధంగా ఉంచారు. తుపాను నేపథ్యంలో ఏవైనా ఇబ్బందులుంటే నగర పాలక సంస్థ 08572- 232745 కాల్ సెంటర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని చెప్పారు.

మున్సిపల్ కార్మికులకు యూనిఫాం అందించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత రెండేళ్లగా యూనిఫాం ఇవ్వకపోవడం దారుణమని.. వెంటనే కార్మికులకు అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండు చేశారు. గురువారం మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుప్పంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మున్సిపాలిటీల్లో యూనిఫాం, సోపులు, ఆయిల్ ఇస్తున్నప్పటికీ కుప్పంలో ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు సేవలందిస్తున్నా.. కార్మికులపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలని తెలిపారు. పని భారం తగ్గించి కార్మిక సమస్యలపై దష్టి పెట్టాలని డిమాండు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20, 21వ తేదీల్లో అనంతపురంలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని.. మహాసభల్లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పార్థిబన్, గోవిందరాజు, సీఐటీయూ జిల్లా నాయకులు డేవిడ్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

రోజుకు 6,156 లీటర్ల పాలసేకరణ : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రోజుకు 6,156లీటర్ల పాలసేకరణ జరుగుతున్నదని జెసి డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం అమరావతి నుంచి ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఎండి, ఏపీ అమూల్ ప్రాజెక్టు సీఈఓ అహ్మద్‌బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న పాలవెల్లువ, ఎంపిఎఫ్‌సి (మల్టీపర్పస్ ఫెసి లిటేషన్ సెంటర్స్) ఎఎంసియులు (ఆటోమేటిక్ మిల్క్‌కలెక్షన్ యూనిట్స్) తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రామకుప్పం, వి.కోట, శాంతిపురం మండలాలలో 74 ఎఎంసీయులలో 66 సెంటర్లు నుండి పాలసేకరణ జరుగుతున్నదని అన్నారు. పాలసేకరణను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొదటివిడతలో మంజూరు అయిన ఎంపీఎఫ్ సి గోడౌన్ నిర్మాణ పనుల పురోగతిలో కలవని జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు పశుసంవర్ధకశాఖ జెడి వెంకట్రావ్, డిసిఓ బ్రహ్మానందరెడ్డి, డైరీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవిచంద్రన్, డిసిసిబి సీఈఓ మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'జయహో బిసి' పేరిట అధికార పార్టీ మోసం

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జయహో బిసి పేరిట నిర్వహించిన సభలో వెనుకబడిన తరగతులకు ఒకకొత్త పథకం గానీ, అదనంగా నిధులు గానీ ప్రకటించకపోవడం ఆ తరగతులను తీవ్ర నిరాశకు గురిచేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. కొత్త పథకాల సంగతి అటుంచితే గతంలో ఉన్న వాటికి కూడా ఈ కాలంలో నిధులు కత్తిరించారు. పేరుకు కులాల వారీగా కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసినప్పటికీ వాటికి నిధులు కేటాయించకపోవడంతో ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయి. అంతేకాకుండా వివిధ వత్తుల వారికి నవరత్నాలలో భాగంగా ప్రకటించిన పథకాలకు వివిధ కారణాలతో (వయస్సు, లింగం, ఆర్థిక హోదా మొదలగునవి) సుమారు సగం మంది, ఇంకొన్నింటిలో మూడింట రెండొంతుల మంది లబ్ధికి దూరంగా మిగిలిపోయారు. వీటిని ఆన్‌లైన్‌లో సరిదిద్దేందుకు తగిన యంత్రాంగం లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. ఈ నేపథ్యంలో బిసిల సంక్షేమం కోసం, వివిధ వత్తుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని, అర్హులైన వారందరికీ పథకాలు అందేవిధంగా తప్పొప్పులను సరిదిద్దేందుకు ఆన్‌లైన్‌లో ప్రత్యేక అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. జయహో బిసి పేరిట విజయవాడలో నిర్వహించిన సభ కోసం అధికార దుర్వినియోగం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులను తరలించారని విమర్శించారు. వివిధ ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు చిన్నపాటి నిరసన కార్యక్రమానికి, సభలకు, ప్రదర్శనలకు విపరీత ఆంక్షలు విధించే పోలీసు యంత్రాంగం బుధవారం నాడు ప్రేక్షక పాత్ర వహించడం గర్హనీయమన్నారు. అధికార యంత్రాంగం, పోలీసులు అన్ని పార్టీలు, సంఘాలపట్ల సమదష్టితో చట్టనిబంధనల ప్రకారం వ్యవహరించకుండా అధికార పార్టీకి విచ్చలవిడిగా వెసులుబాటు కల్పించడం అప్రజాస్వామికమని అన్నారు. అధికార, పోలీసు యంత్రాంగాలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.

క్షతగాత్రులను పరామర్శించిన డిప్యూటీ సిఎం

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి తక్షణ సాయం రూ.5లక్షలు

గాయపడ్డవారిని పరామర్శిస్తున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పూతలపట్టు మండలం లక్ష్మయ్య ఊరు వద్ద ట్రాక్టర్ బోల్తాపడి ఆరుగురు మృతిచెందిన సంఘటన చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తక్షణసాయంగా ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు అందజేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కళత్తూరు నారాయణస్వామి తెలిపారు. గురువారం ఈనెల 7వ తేది బుధవారం రాత్రి పూతలపట్టు మండలం లక్ష్మయ్య ఊరు వద్ద ట్రాక్టర్ బోల్తా పడ్డ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల వివరాలు ఇలా ఉన్నాయి. సురేంద్రరెడ్డి (52), వసంతమ్మ (50), రెడ్డమ్మ (31), తేజ (25), వినీషా (3), దేశిక (2) మృతిచెందగా 19 మంది గాయపడ్డారు. వీరందరూ చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఒకర్ని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో మరణించిన వారి మతదేహాలకు డిప్యూటీ సిఎం కలిసి పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబుతో కలిసి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఐరాల మండలం మెటకంపల్లిలో ట్రాక్టర్ డ్రైవర్ సురేంద్రరెడ్డి కుటుంబ సభ్యులను, బలిజపల్లిలో మతురాలు వసంతమ్మ కుటుంబ సభ్యులను, తవనంపల్లి మండలం తెల్లగుంట్లపల్లిలో గుణశేఖర్ భార్య మతురాలు తేజ, పిల్లలు వినీషాశ్రీ, దేశాశ్రీలకు, చిత్తూరు మురుకంబట్టు వద్ద మతురాలు రెడ్డమ్మలకు పూలమాలవేసి నివాళులర్పించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ జరిగిన సంఘటన చాలా బాధాకరమని, ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తక్షణ సాయంగా మతులు ఒక్కొక్కరికి 5లక్షల రూపాయలు చొప్పున వారి కుటుంబాలకు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి తనవంతు సహాయంగా రూ.25వేలు అందిస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ రిషాంత్‌రెడ్డి, జేసి వెంకటేశ్వర్లు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. తెలుగుదేశం నాయకులు దొరబాబు, కఠారి హేమలత మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఆర్థికసాయం ప్రకటించాలని, గాయపడ్డవారికి రూ.5లక్షల ఆర్థికసాయం ప్రకటించాలని కోరారు.

గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని సూచిస్తున్న కలెక్టర్

పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విలువలతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్న విషయాన్ని గ్రహించి విద్యార్థిదశలో క్రమశిక్షణతో చదువుకోవాలని ఆర్కే విద్యాలయా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డీకే బద్రి నారాయణ తెలిపారు. బుధవారం ఆర్‌కే విద్యాలయం జూనియర్ కళాశాల 16వ ఫ్రెషర్స్ డే స్థానిక బాలత్రిపుర సుందరీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరస్పాండెంట్ బద్రి నారాయణ, ప్రిన్సిపాల్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం పట్టుదల ఉంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలు సాధించవచ్చు అన్నారు. ఒకసారి ఓడినంత మాత్రాన విజయం రాదనుకోవడం అవివేకమే అన్నారు. పట్టుదలతో కషిచేసి విజయం సాధించేంతవరకు కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్చి 22 ఇంటర్ పబ్లిక్‌పరీక్షలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. సీనియర్ అధ్యాపకులు శ్రీరాములు రెడ్డి, సాయి ప్రసాద్, వెంకట ప్రసాద్ మరియు మునిరత్నం రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత నైపుణ్యత కీలకం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యార్థులకు వ్యక్తిగత నైపుణ్యత కీలకమని చిత్తూరు ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు సూచించారు. గురువారం ఆర్కే డిగ్రీ కళాశాల ఐదవ ఫ్రెషర్స్‌డే స్థానిక శ్రీబాలత్రిపుర సుందరీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ, పట్టుదల ఏకాగ్రతతో చదివితే అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. నేటి పోటీప్రపంచంలో వ్యక్తిగత నైపుణ్యాలు కీలకమని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ డీకే బద్రినారాయణ మాట్లాడుతూ జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగం సంపాదించడంలో కమ్యూనికేషన్స్ స్కిల్స్ కీలకమని వాటిని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చిత్తూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రాహుల్‌రెడ్డి, సీతమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంఎల్‌ఏ శ్రీనివాసులు

భూహక్కు పత్రాలు పంపిణీకి చర్యలు తీసుకోండి

సిసిఎల్‌ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రీసర్వే పూర్తిఅయిన గ్రామాల్లో భూహక్కు పత్రాలు పంపిణీకి చర్యలు తీసుకోవాలని సిసిఎల్‌ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి సంబంధితశాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో సిసిఎల్‌ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుంచి కలెక్టర్ యం.హరి నారాయణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సిసిఎల్‌ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ రీసర్వే పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. రీసర్వే చేస్తున్నప్పుడు ఉత్పన్నమైన సమస్యలను అత్యంత ప్రణాళికాబద్ధంగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని, ప్రజలను పూర్తిస్థాయిలో సంతప్తి పరిచేలా వారి భూసమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారాలు చూపేలా రీసర్వే ఉండాలన్నారు. ఈసర్వే ద్వారా రెవెన్యూ వ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రక్షాళన అవుతుందని రికార్డులు, డేటా అంతా స్వచ్ఛీకరణ జరుగుతుందని చెప్పారు. ఈఅంశాలను అధికారులు దష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని సూచించారు. రీసర్వే అనంతరం కొలత రాళ్లు పని పూర్తిచేయాలని సూచించారు. సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాల్లో భూహక్కు దారులకు జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. మరో వారంలో 22వేల పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్ణీత గడువు లోగా మ్యుటేషన్లను తీసుకోవాలని, ఇప్పటివరకు పెండింగులో ఉన్నవాటిపై ఎప్పటికపుడు చర్యలు చేపట్టాలన్నారు.

269 కాంప్లెక్స్ నిర్మాణాలు పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమంలో భాగంగా మంజూరైన 488 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా 269 కాంప్లెక్స్ నిర్మాణాలను పూర్తిచేయడం జరిగిందని కలెక్టర్ యం.హరినారాయణన్ తెలిపారు. గురువారం అమరావతి నుంచి పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివద్ధిశాఖ కమిషనర్ కోనశశిధర్ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా పంచాయతీరాజ్‌కు సంబంధించిన స్వమిత్ర, జగనన్న స్వచ్ఛసంకల్పం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, జల్‌జీవన్ మిషన్, పీఎంజిఎస్‌వై పథకాలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమంలో భాగంగా మంజూరు అయిన 488 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా 269 కాంప్లెక్స్ నిర్మాణాలను పూర్తిచేయడం జరిగిందన్నారు. 697 గ్రామపంచాయతీలలో మొత్తం 1928మంది క్లాప్ మిత్రాలు స్వచ్ఛసంకల్పం కార్యక్రమం భాగంగా విధులు నిర్వహిస్తున్నారని, గ్రామాలలో ప్రతి ఇంటి నుండి తడి, పొడిచెత్త విడివిడిగా సేకరించేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలలో వర్మీకంపోస్ట్ ద్వారా ఆదాయ వనరులను ఏర్పరుచుకునేందుకు కషి చేస్తున్నామని, కొత్తగా మంజూరైన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్మాణ పనులను చేపట్టడం, ఆధార్ సీడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నా మన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన రైతుభరోసా కేంద్రాలు, గ్రామసచివాలయాలు, డాక్టర్ వైయస్సార్ హెల్త్‌క్లీనిక్‌ల నిర్మాణపనుల పురోగతిపై ప్రత్యేకదష్టి సారించామని జిల్లా కలెక్టర్ వివరించారు.

ద్విచక్రవాహన దొంగలు అరెస్టు

15 వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు- వేలూరు జాతీయ రహదారి గొల్లమండుగు క్రాస్ వద్ద పోలీసుల తనిఖీలో ఆరుగురు ద్విచక్రవాహనాల్లో వస్తూ పోలీసులను గమనించి పారిపోయే ప్రయత్నం చేశారు. ఇందులో నలుగుర్ని పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. పట్టుబడ్డ నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు రూ.25 లక్షలు విలువచేసే 15 ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ ముద్దాయిలు తమళనాడు రాష్ట్రనికి చెందిన వారని జిల్లాలోని పలు ప్రాంతాల్లో ద్విచక్రవాహనాల చోరిలకు పాల్పడిన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు నిందితులు లక్ష్మణ్, తిరుమలై, విజ్ఞాస్, సంతోష్‌లను రిమాండ్‌కు తరలించారు.

ద్విచక్రవాహన దొంగల అరెస్టును చూపుతున్న పోలీసులు

గ్రామాల అభివృద్ధే సర్పంచుల కర్తవ్యం

ప్రజాశక్తి-సోమల: గ్రామాల అభివృద్దే సర్పంచుల కర్తవ్యమని..అభివృద్ధి పనులకు ప్రణాళికలు అవసరమని ఎంపీడీవో నాగరాజు అన్నారు. గురువారం స్థానిక సమావేశ భవనంలో అన్ని శాఖల అధికారులు.. ప్రజాప్రతినిధులతో గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళికల విధులు.. విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమల పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌కుమార్, కందూరు పంచాయతీ కార్యదర్శి జయశంకర్ అభివద్ధి ప్రణాళికల రూపకల్పన.. పలు శాఖల ప్రాధాన్యత, కార్యాచరణ, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పంచాయతీరాజ్ సంస్థలు స్థానిక ప్రభుత్వాలుగా సమర్థవంతంగా పనిచేయుటకు గ్రామస్థాయిలో బలమైన వ్యవస్థగా ప్రతి 2000 మంది జనాభాకు గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పథకాలను ప్రజలకు చేరవేసేందుకు గ్రామ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ ప్రభాకర్, అమాస మోహన్, నాగేశ్వరరావు, సర్పంచులు ఎంపిటీసీలు, అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కార్వేటినగరం: పంచాయతీని అభివద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మేజర్ పంచాయతీ ఈవో పీఎస్ మణి అన్నారు. మండల స్థాయిలోని పంచాయతీ కార్యదర్శులతో గురువారం వెలుగు కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ప్రతి పంచాయతీ అభివద్ధి చెందే విధంగా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. తాగునీరు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దష్టి పెడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణ అడ్డుకోవాలని వినతి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఎస్ నడింపల్లి పంచాయతీ సూరయ్యగారిపల్లె ఎస్టీ కాలనీకి సమీపంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని.. నిరుపేదల్లో అర్హులైన వారికి ఇంటి స్థలాలు, స్మశాన వాటికలకు మంజూరు చేయాలని కాలనీవాసులు తహసీల్దారు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. తమ గ్రామంలో 15 కుటుంబాల వారు కాపురాలు ఉంటున్నామని.. గ్రామానికి సమీపంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కొందరు ఆక్రమిస్తున్నారని రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాగరత్న, చిన్నబ్బ, అమరావతి, లక్ష్మీదేవి, చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పూజలో మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-సోమల: సదుం మండలం ఎర్రాతివారిపల్లె గ్రామంలో వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం ఉదయం పూజలు నిర్వహించారు. ఉదయం తిరుపతిలోని కపిలతీర్థం వద్ద ఆయన అయ్యప్పస్వామి మాల ధరించిన అనంతరం స్వగ్రామంలోని అయ్యప్ప ఆలయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి పలువురు సమస్యలపై అర్జీలను అందించారు. అనంతరం ఆలయ అన్న ప్రసాద భవనంలో భక్తులతోపాటు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, సీఐ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ లక్ష్మీకాంత్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం

సదుం మండలంలోని గూబలవారిపల్లికి చెందిన ధనుంజయ అనే వ్యక్తి ప్రమాదంలో గాయపడగా ఆయన చికిత్స పొందేందుకు మంత్రికి ఆర్థిక సాయం అందజేయాలని గతంలో వినతిపత్రం అందించారు. ఈ క్రమంలో మంత్రి గురువారం సదుం కోటమలై అయ్యప్పస్వామి దర్శనానికి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1.40 లక్షల చెక్కును అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లప్ప, జడ్పీటీసీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

చిన్న వేపంజేరి సర్వేయర్ సరెండర్

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని చిన్న వేపంజేరి సచివాలయంలో పనిచేసే సర్వేయర్‌ను కలెక్టరేట్ కు సరెండర్ చేశారు. సర్పంచ్ ఝాన్సీహేమశేఖర్‌రెడ్డికి స్థానికులు నుంచి సచివాలయ సర్వేయర్‌పై పలువురు ఫిర్యాదులు చేశారు. ఈ విషయంపై ఆమె వారం రోజులు క్రితం రవికుమార్‌ను ప్రశ్నించారు. అయితే సర్పంచ్‌కు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ దష్టికి తీసుకెళ్లి రాత పూర్వకంగా తెలిపారు. ఫిర్యాదు మేరకు గంగాధరనెల్లూరు రెవెన్యూ అధికారులను విచారణ నివేదిక అందజేయాలని ఆదేశించారు. జేసీ ఆదేశాల మేరకు తహసీల్దారు ఇన్బనాథన్ నివేదిక తయారు చేసి జేసీకి అందించారు. దీంతో సర్వేయర్ రవి కుమార్‌ను కలెక్టరేట్ కు సరెండర్ చేసినట్లు అధికారులు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి-వి.కోట: సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేసి వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీపీ యువరాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల పరిధిలోని ఓగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సరైన అవగాహన లేక రోగాల బారిన పడుతున్నారని.. వారికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అంతకుముందు ఓగు ఎస్ బండపల్లి సచివాలయం పరిధిలో శుక్రవారం, శనివారం పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలో జరగబోయే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు, నాయకులకు సూచనలు చేశారు.

నేడు పట్టుబడిన వాహనాల వేలం

ప్రజాశక్తి-శాంతిపురం: రాళ్లబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలను శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు వేలం వేయనున్నట్లు ఎస్సై మునిస్వామి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 17 మోటారు సైకిళ్లు, రెండు కార్లు, ఓ ఆటోను వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రామకుప్పంలో...

ప్రజాశక్తి-రామకుప్పం: వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్యం తీసుకొస్తామని మాజీ సీఎం పీఏ మనోహర్, మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయరెడ్డి, మాజీ జడ్పీటీసీ మునిస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని ముద్దనపల్లి పంచాయతీలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. నిత్యావసర ధరలు, బస్ ఛార్జీల పెంపు, విద్యుత్ కోతలు, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తదితర వాటిని వివరించారు. టీడీపీ హయాంలో సామాన్య ప్రజలు అభివద్ధి చెందే విధంగా ధరలు ఉండేవని.. వివిధ పథకాలు ప్రవేశపెట్టి ఆర్థికంగా అభివద్ధి చెందారని గుర్తు చేశారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి విజయం చేరుకూర్చాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహులు, నేతలు చలపతి, చిన్న కష్ణ, చంద్రశేఖర్, వెంకటాచలం, వెంకటేష్, షణ్ముగం, రమేష్, మురళీ, గజేంద్ర పాల్గొన్నారు.

వెదురుకుప్పం: వెదురుకుప్పంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని ఆ పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ మీడియా కో-ఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్ తెలిపారు. గురువారం వెదురుకుప్పంలో నూతన పార్టీ కార్యాలయానికి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రముఖులతో త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. పార్టీ మండలాధ్యక్షుడు కామసాని లోకనాథరెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బట్టే చాణిక్యప్రతాప్, క్లస్టర్ ఇన్‌ఛార్జి కోనేరు చెంగల్రాయరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావిళ్ల వెంకటాద్రినాయుడు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం

బంగారుపాళ్యం: ప్రజల నడ్డి విరిస్తున్న ప్రభుత్వాన్ని సాగనంపాలని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి అన్నారు గురువారం మండల కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన భారాన్ని మోపుతున్నారని.. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేక భావం ఎక్కువైందని .. రాష్ట్రానికి పట్టిన ఖర్మను తొలగించినందుకు ప్రతిఒక్క ఆంధ్రుడు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, చిత్తూరు పార్లమెంటు కార్యవర్గ కార్యదర్శి కోకా ప్రకాష్ నాయుడు, మాజీ సింగిల్ బెండ ఛైర్మన్ హేమచంద్రనాయుడు, ఎన్నారై విక్రమ్, క్లస్టర్

బంగారుపాళ్యంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీడీపీ నేతలు

ఇన్‌ఛార్జి ధరణినాయుడు, వాణిజ్య విభాగ అధ్యక్షుడు భాష్యం, వంశీచౌదరి, తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు, మైనార్టీ నాయకులు జాకీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిపల్లి: మండలంలోని టీడీపీ ఆధ్వర్యంలో గురువారం పొగరుపల్లి పంచాయతీ చింతరపాలెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు టి.ఎం.బాబునాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ .. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనపై ఇంటింటికి వెళ్లి అభిప్రాయాలను సేకరించారు. గ్రామాలలో కనీస మౌలిక వసతులు సైతం కల్పించలేదని వాపోయారు. కార్యక్రమంలో అగరం సర్పంచ్ గోపాల్, యూనిట్ ఇన్‌ఛార్జిలు గోవిందస్వామి, ప్రకాష్, నాయకులు మునిరత్నం, పోగురుపల్లి పార్టీ ప్రెసిడెంట్ యుగంధర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మాండూస్'పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -పాలసముద్రం: మాండూస్ తుపాను తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు బాబు, ఎంపీడీవో విద్యావతి సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ 9,10వ తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.. ఎక్కడైనా చెట్లు పడితే తొలగించేందుకు వీలుగా పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు, గ్రామాల్లోని ప్రజలు ఇంటి బయట తిరుగుకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలతో పాటు గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు మధుబాబు, ఎంఈవో రాజేంద్రప్రసాద్, ఏఎస్ఐ మురుగేష్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పెద్దపంజాణి: రాష్ట్ర వాతావరణ శాఖ సూచనల

మేరకు మాండోస్ తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు హనుమంతు అన్నారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులుకు సూచనలు చేశారు. ఎంపీడీవో భాస్కర్, డిప్యూటీ తహసీల్దారు ఫణి కుమార్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: తుపాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు బెన్‌రాజ్ అన్నారు. గురువారం గ్రామాల్లో వర్షంపై దండోరా కార్యక్రమం చేపట్టారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: సచివాలయ సిబ్బంది వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలను వారికి అందించాలని ఎంపీపీ ఎన్.రెడ్డప్ప అన్నారు. గురువారం పెద్దవెలగటూరుపల్లి, సచివాలయాల్లో ఎంపీపీ తనిఖీలు చేపట్టారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని.. అలాగే అర్హులైన లబ్ధిదారులకు పించన్లు, రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యదర్శులు శ్రీనివాసులు, హరిత,

ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, రాజుపల్లి సర్పంచ్ నాయకులు శంకర్‌రెడ్డి, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ వికలత్వం మాయం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఫిజియోథెరపీతో వికలత్వం మాయమవుతుందని సహిత విద్య సమన్వయకర్త ప్రభాకర్ వర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భవిత కేంద్రాని సహిత విద్య సమన్వయకర్త ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో నిర్వహించే ఫిజియోథెరపీని వికలాంగుల చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికలాంగ విద్యార్థుల కోసం ప్రతి వారం ప్రభుత్వం ఉచిత ఫిజియోథెరపీ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పిల్లల మానసిక, శారీరక పరిస్థితులను అడిగి

తెలుసుకున్నారు. కార్యక్రమంలో సహిత ఉపాధ్యాయురాలు సింధూజ, ఫిజియోథెరపీ వైద్యులు కిశోర్ పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలల ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని రణధీరపురం గ్రామపంచాయతీ (బిటిఆర్ కాలనీ)లో నివాసం ఉన్న నలుగురు బాలలు నాని, లోకేష్, వెంకటేష్, మోహిత్ బుధవారం నుండి కనబడుటలేదని విద్యార్థుల తల్లిదండ్రులు అలిపిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై అలిపిరి ఎస్ఐ ఇమ్రాన్ భాష మిస్సింగ్ కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పిల్లల మిస్సింగ్ సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ గ్రూపులో విస్తృతంగా ప్రచారం అయ్యేలా పోలీసులు చర్యలు చేపట్టారు. మరోవైపు మంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదుతువుతున్న వీరి హాజరు, నడవడికపై పోలీసులు సమాచారాన్ని సేకరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు కనబడలేదని కన్నీరు పెట్టుకొంటూ గుబులు చెందుతున్న

నేపథ్యం లో గురువారం సాయంత్రం తిరుమల కాలినడక మార్గంలో తప్పిపోయిన బాలలు ఉన్నట్లు అలిపిరి ఎస్ఐ ఇమ్రాన్ బాషాకు సమాచారం అందింది. వెంటనే వారిని అలిపిరి పోలీస్ స్టేషన్‌కు తరలించి వారి తల్లి దండ్రులకు అప్ప గించారు. దీంతో ఇటు పోలీసు అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

కాంగ్రెస్‌తోనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం

ప్రజాశక్తి- రేణిగుంట: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీఆర్ రావనన్ పేర్కొన్నారు. గురువారం గాజులమండ్యం హరిజన వాడలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: గంగాధర నెల్లూరు హైస్కూల్లో గురువారం మధ్యాహ్నం డీఈవో విజయేంద్రరావు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హైస్కూల్లో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో పాఠ్యాంశాలు ఎంతవరకు పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు. మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంతమంది.. ఎంతమంది హాజరయ్యారని వివరాలు అడిగారు. అనంతరం రికార్డులును పరిశీలించారు. కార్యక్రమంలో హేమలత , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మారుతికి దహన క్రియలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పెద్దాపురం గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌పై ప్రమాదవశాత్తు పడి కోతి మృతిచెందింది. కట్లు నారాయణప్ప విద్యుత్తుశాఖ అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్‌పై ఉన్న కోతికి దహన క్రియలు చేపట్టారు. కార్యక్రమంలో నాగరాజా, కిట్ట, గోవిందగౌడ్, హేమగిరి పాల్గొన్నారు.

12న ప్రధానమంత్రి అప్రెంటీస్ మేళా

ప్రజాశక్తి-శాంతిపురం: స్థానిక తుమ్మిసి రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 12న ప్రధానమంత్రి అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నగేష్ ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని పలు కంపెనీలకు చెందిన ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని తుర్లపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన యల్లమ్మ దేవి ఆలయంలో గ్రామస్థులుకలిసి భక్తిశ్రద్ధలతో గురువారం విగ్రహ ప్రతిష్ఠ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్లపల్లి కాలనీకి రెండు ఎకరాల భూమి దానం చేసిన జి.సి నాయుడు, మనవడు జి సి నారాయణస్వామిని కాలనీవాసులు, అమ్మవారి ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

రైల్వే అధికారులకు వినతి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: గేటు పుత్తూరు ప్రజలకు చుట్టుపక్కల గ్రామాల వాసులకు గేటు దారి ఏర్పాటు చేయాలని మంత్రి ఆర్కే రోజా పుత్తూరు రైల్వే డివిజనల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో ఉన్న గేటు రైల్వే పట్టాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూపుత్తూరు పట్టణానికి పక్కనే గల గేటు పుత్తూరు పట్టణంలోని ద్రౌపదమ్మ గుడి ఎదురుగా ఉన్న దారిని మూసి వేయడం వలన గేట్ పుత్తూరు ప్రజలకు ఇబ్బందిగా ఉందన్నారు. గేటు పుత్తూరు వాసులువెళ్లేందుకు రైల్వే లైన్‌దాటడానికి అనుమతివ్వాలని, మార్గం రెడీ చేసి ఇవ్వాలని కోరారు.

ప్రతిరోజు దినపత్రికలు చదవాలి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: వసతిగహాల్లో చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయిలో జరుగు సివిల్స్ పోటీపరీక్షలలో విజేతలుగా ఎదగాలంటే ప్రతిరోజు తెలుగు, ఆంగ్ల దినపత్రికలు సుమారు రెండు గంటలపాటు చదవడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి సులభతరమని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ డి.చక్రపాణి ఐఏఎస్ రిటైర్డ్ (హైదరాబాదు) గురువారం ఉదయం 11గంటలకు స్థానిక బాబు జగజ్జీవన్ రామ్ భవన్‌లో ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ పి.అంజయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో పాల్గొని విద్యార్థులకు చైతన్యం కలిగించారు. మరోప్రముఖ అతిధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, న్యాయమూర్తి జస్టిస్ పిఎస్.నారాయణ పాల్గొని మాట్లాడుతూ అనేక కష్టాలకు ఓర్చి యూనివర్సిటీ స్థాయి వరకు పేదవిద్యార్థులు రావడం చాలా సంతోషకరం అన్నారు. అంతేకాకుండా తాత్కాలిక ప్రయోజనాల కంటే దీర్ఘకాలిక మార్పు కోసం ఏకాగ్రతతో

చదవగలిగితే కార్పొరేట్ కాలేజీలలో చదివే విద్యార్థులకు దీటుగా ఉన్నతస్థాయికి ఎదగడానికి అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. సాంఘిక సంక్షేమశాఖ తిరుపతి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య మాట్లా డుతూ తల్లిదండ్రుల సహ కారంతో వసతి గహాల్లో చదువుతున్న మీరు ఈస్థాయికి రావడానికి ప్రధాన కారణం వారి ఆశీ స్సులు, అధికారుల సహాయ సహకారాలు తీసుకొని సమాజంలో మేము ఎవరికీ తక్కువ కాదు అన్నట్లు చదవ వలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గహాల వార్డెన్స్ కె.ప్రసూన, మునిశేఖర్, రాధా, అనిలా, ప్రిన్సిపాల్ రత్నప్రభతో పాటు ప్రజా సంఘాల నాయకులు పి.అమర్నాథ్, దొరస్వామి రెడ్డప్ప పాల్గొని ప్రసంగించారు.

క్రైం న్యూస్

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని.. లింగ వివక్షత చూపరాదని ప్రిన్సిపల్ డాక్టర్ బి. అన్నపూర్ణ శారద సూచించారు. గురువారం వెదురుకుప్పంలోని డాక్టర్ వైఎస్సార్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుంచే మంచి అలవాట్లు నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సి.మంగళగౌరీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎం సహాయనిధి సాయం

ప్రజాశక్తి-పలమనేరు,పెద్దపంజాణి: పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే వెంకటే గౌడ చేతుల మీదుగా గురువారం బాధితులకు అందించారు. పెద్దపంజాణి మండలానికి చెందిన రెడ్డివారి సుశీల, వెంకట్రమణలకు ప్రభుత్వం ద్వారా రూ.4 లక్షల చెక్కును అందుకున్నారు. కార్యక్రమంలో పెద్దపంజాణి మండల కన్వీనర్ బాగా రెడ్డి, శ్రీనివాసులు, అమరనాథ రెడ్డి, పట్టణ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్, టెర్రకోట రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి-పలమనేరు: రైతులకు అందుబాటులో వ్యవసాయాధికారులు ఉండాలని ఏడీఏ అన్నపూర్ణాదేవి సూచించారు. పలమనేరు డివిజన్ స్థాయి పరిధిలోని పలమనేరు, బెరెడ్డిపల్లి, వికోట, రామకుప్పం, శాంతిపురం, కుప్పం, గుడుపల్లి వ్యవసాయాధికారులకు రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీడీఏ గోపాల్ మాట్లాడుతూ పొలంబడి నియమాలు, విధానాలు, ప్రస్తుత ప్రభుత్వ పథకాలపై వివరించారు. తుపాన్ ప్రభావంతో రైతాంగం నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓలు, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

చురుగ్గా వనదుర్గాపురం రోడ్డు పనులు

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని పాలసముద్రం నుంచి వనదుర్గాపురం గ్రామం వరకు అటవీ మార్గంలో రోడ్డు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గురువారం రోడ్డు పనులను జడ్పీటీసీ సభ్యులు అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మార్గంలో ప్రజలు ఇబ్బందులు పడేవారని.. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో సుమారు ఐదు కిలోమీటర్ల వరకు రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు. డిప్యూటీ సీఎం రూ.కోట్లతో అభివద్ధి పనులు చేస్తున్నారని.. మండల పరిధిలోని ప్రజలు ఆయనకు రుణపడి ఉంటామన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని బట్టందొడ్డి పంచాయతీ రామాపురానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు నటరాజ అనారోగ్యంతో గురువారం మతి చెందారు. స్థానిక నాయకుల సమాచారంతో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి రామాపురం చేరుకుని పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యార్థులకు విద్యామృతంపై అవగాహన

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని.. బాల్యం నుంచే సేవాభావం అలవర్చుకోవాలని మండల విద్యాశాఖాధికారి నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యామృతం ఓరెంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యామృత కార్యక్రమంలో దీక్ష యాప్‌లో ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా విద్యను అందించాలని.. ఉపాధ్యాయులు 5 నిమిషాల వీడియోను అప్లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్, జిల్లా రిసోర్సు పర్సన్ సుబ్రహ్మణ్యం , సీఆర్పీలు సుశీల, కష్ణమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: మండలం కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శిరిడి సాయిబాబా ఆలయం వీధిలో నూతనంగా గురువారం ఎరువుల దుకాణాన్ని జడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, డీసీసీబీ బ్యాంకు డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులకు మెరుగైన సౌకర్యం అందించడం కోసం వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎరువుల దుకాణాన్ని ప్రారంభించారన్నారు. రైతులకి తక్కువ ధరలకే నాణ్యమైన ఎరువులు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వైసీపీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, జనార్ధన్, కుప్పయ్య పాల్గొన్నారు.